మినీ స్టేడియం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, జూన్ 26 : బండారుపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న మినీ స్టేడియం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పంచాయతీరాజ్ డీఈ అజయ్‌కుమార్‌తో కలిసి స్టేడియం పనులతో పాటు ఇండోర్ స్టేడియం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నంబర్ 298/62లో అర ఎకరం విస్తీర్ణంలో స్టేడియం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఇన్‌చార్జి క్రీడల అధికారి తుల రవి, ఇతర అధికారులు ఉన్నారు.

మినీస్టేడియం స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చి మోస పోవద్దు

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇటీవల చేపట్టిన ఉద్యోగాల నియమాకాల కోసం అభ్యర్థులు దళారులను ఆశ్రయించి మోస పోవద్దని కలెక్టర్ దివాకర బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. మే17 నుంచి 22 వరకు దరఖాస్తులను స్వీకరించామని, అభ్యర్థుల మెరిట్ లిస్ట్‌ను https://mulugu.telangana.gov.in/లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు. మెరిట్ లిస్ట్ ప్రకారం ఉద్యోగాలు కేటాయించనున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్‌లో తమ మెరిట్‌ను పరిశీలించుకోవాలని సూచించారు. పోస్టుల నియామకం కమిటీ నిర్ణయం మేరకు పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు అడిగినట్లయితే కలెక్టరేట్‌లోని హెల్ప్ లైన్ నంబర్ 1800425 7109కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు నని కలెక్టర్ పేర్కొన్నారు.

ములుగు మోడల్ బస్టాండ్ కోసం స్థల పరిశీలన

ములుగు జిల్లా కేం ద్రంలో ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మోడల్ బస్టాండ్ నిర్మాణం కోసం స్థానిక అధికారులతో కలిసి బుధవారం సాయంత్రం కలెక్టర్ టీఎస్ దివాకర స్థల పరిశీలన చేశారు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో రెవెన్యూ అధికారులతో కలిసి స్థల సేకరణ పూర్తి చేసి బస్టాండ్ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కలెక్టర్ వెంట ఈఈ భాస్కర్, డిప్యూటీ ఆర్ఎంవో భానుకిరణ్, డీఎం సురేశ్, బస్టాండ్ కంట్రోలర్ కుమార్ ఉన్నారు.

విద్యార్థులకు వసతులు కల్పించాలి

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నిబంధనల మేరకు వసతులు కల్పించాలని కలెక్టర్ దివాకర అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన జాకారం సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- ములుగు, భూపాలపల్లి కలెక్టర్లు రాహుల్ శర్మ, టీఎస్ దివాకర
- జిల్లాల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేసిన అధికారులు
- ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు

కృష్ణాకాలనీ : అంబేద్కర్ క్రీడా మైదానంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే

ములుగురూరల్ : మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, ఏఎస్పీ, అదనపు ఎస్పీ, విద్యార్థులు

వెంకటాపురం(నూగూరు)/వాజేడు/గణపురం/ములుగురూరల్/కృష్ణకాలనీ,జూన్ 26: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ క్రీడా మైదానం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తుకు అలవాటు పడి నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు సైతం పిల్లల వ్యవహార శైలిని పరిశీలించాలని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం అలవాటు ఉన్న వారి సమాచారం పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖల సిబ్బందికి తెలపాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో కొందరు వ్యక్తులు డబ్బు సంపాదనే ధ్యేయంగా యువతకు మత్తుపదార్థాలు చాక్లెట్లు తదితర తినుబండారాల రూపంలో అలవాటు చేస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేపించారు. అలాగే జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వర్‌రావు, డీఎంహెచ్‌వో మధుసూదన్, ఆర్డీవో మంగీలాల్, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాంరెడ్డి పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు అవగాహన రాలీ తీశారు. కలెక్టర్ దివాకర, ఎస్పీ శబరీష్, అదనపు కలెక్టర్ శ్రీజ, ఏటూరునాగారం ఏఎస్పీ మహేశ్ బాబాసాహెబ్‌గీతే హాజరై జెండా ఊపి ప్రారంభించారు. మాదవ ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదవ ద్రవాలపై, వ్యసనాలపై తనకు ఎదురైన చేదు అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం మాదకద్రవ్యాలను వాడడంతో కలిగే అనర్థాలతో రూపొందిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డీడబ్ల్యూవో స్వర్ణలతాలెనినా, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ములుగు, వెంకటాపూర్, పస్రా, ఏటూరునాగారం, మంగపేట ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్‌రావు, సతీశ్, కమలాకర్, తాజొద్దీన్, సూరి పాల్గొన్నారు. గణపురం మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. హెచ్ఎల్ కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ పరమేశ్వర్ పాల్గొన్నారు. వాజేడు మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై ఆర్ హరీశ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. హైస్కూల్ హెచ్ఎం ఆనందరావు, సిబ్బంది పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండల పరిధిలోని చొక్కాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ డే సందర్భంగా ర్యాలీ తీశారు. ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూన్ 25 : వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలపై పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, బీసీ, ఎస్సీ, గిరిజన సంక్షేమ, విద్య, డీఆర్డీఏ, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ చేయాలన్నారు. ప్రతి నెలా 1,12,21వ తేదీల్లో మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలని ఆదేశించారు. అలాగే మహిళా, శిశు సంక్షేమ, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 19 నుంచి జూలై 3 వరకు సికిల్ సెల్ అనీమియా బాధితులను గుర్తించేందుకు స్క్రినింగ్ జరుగుతున్నదని, మొదటి, రెండు దశల్లో నిర్వహించిన వైద్య పరీక్షల్లో 24 మందిని గుర్తించామని తెలిపారు. మూడో దశలో జిల్లాలోని

కృష్ణకాలనీ : ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్

441 పాఠశాలల్లోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, ముగ్గురు విద్యార్థులకు వ్యాధి లక్షణాలు ఉన్నాయన్నారు. సికిల్ సెల్ అనీమియా వైద్య పరీక్షల నిర్వహణకు 2,700 ర్యాపిడ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. డీఎంహెచ్‌వో మధుసూదన్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వర్‌రావు, డీపీవో నారాయణరావు, బీసీ సంక్షేమాధికారి శైలజ, డీఆర్డీవో నరేశ్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

దవాఖానకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 100 పడకల దవాఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులతో కలెక్టర్ మాట్లాడారు. కార్పొరేట్ దవాఖానకు ధీటుగా వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. అలాగే వంద శాతం సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు.

ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

కృష్ణకాలనీ: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానం ఆవరణలోని ఈవీఎం, వీవీప్యాట్‌ల స్ట్రాంగ్ రూమ్, గోడౌన్‌ను బుధవారం కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వీవీ ప్యాట్ స్లిప్పులు, అడ్రస్ టాగ్స్, ధర్మల్ పేపర్ తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోడౌన్ వద్ద పటిష్ట భద్రత కొనసాగించాలని సూచించారు. ఈవీఎం, వీవీ ప్యాట్‌లను పరిశీలించి, తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

చెక్కులు అందజేస్తున్న పెద్దపల్లి జడ్పీ వైర్మన్ పుట్ట మధు

బీఆర్ఎస్ ప్రమాద బీమా చెక్కుల పంపిణీ

కాటారం, జూన్ 26 : రాష్ట్రంలో ప్రతి రాజకీయ పార్టీ కార్యకర్తలను కేవలం ప్రచార కర్తలుగా మాత్రమే చూశాయని, కానీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం ఇంటి బిడ్డలుగా భావించి ప్రమాద బీమా ప్రవేశపెట్టారని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తకు ఏదైనా జరిగితే ఆ కుటుంబం వీధిన పడొద్దని ఉద్దేశంతో బీమా కల్పించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఈ మేరకు కాటారం మండలం దామెరకుంటకు చెందిన పార్టీ కార్యకర్త సమ్మయ్య, మహాముత్తారం మండలం బోర్లగూడెంకు చెందిన కిష్టన్‌రావు మృతి చెందగా, పార్టీ నుంచి ప్రమాద బీమా ద్వారా ఒక్కొక్కరికీ రూ.2లక్షల చొప్పున చెక్కులు మంజూరయ్యాయన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేసినట్లు చెప్పారు.

అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలి

వాజేడు, జూన్ 26 : వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో కోరం క్రాంతికుమార్ అన్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సిబ్బందితో మాట్లాడారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీయడంతో పాటు పీహెచ్‌సీలో ప్రసవం అయిన బాలింతలతో మాట్లాడి తల్లిబిడ్డ ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ముసుమూరు పంచాయతీలో నిర్వహిస్తున్న మొదటి విడుత దోమల మందుల పిచికారీ పనులను పరిశీలించారు. వైద్యాధికారులు మహేందర్, మధూకర్, సబ్ యూనిట్ అధికారి నర్సింహారావు, హెల్త్ సూపర్‌వైజర్ కోటిరెడ్డి, స్టాఫ్‌నర్సు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

గోవిందరావుపేట, జూన్ 26 : మండలంలోని లక్ష్మవరం పంచాయతీ దుంపెల్లిగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం బొబ్బా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్‌రెడ్డి రూ.1.50 లక్షల విలువైన విద్యా సామగ్రి పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి కృషి చేయాలన్న సంకల్పంతో పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్సులు, పెన్సిల్స్,డ్రెస్‌లు, షూస్, సాక్స్, టైలు విద్యార్థులకు అందించామన్నారు. హెచ్ఎం తిరుపతయ్య, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్రీరాములు, సాంబమూర్తి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

చిట్యాల, జూన్ 26 : చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లోని మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బుధవారం పరామర్శించారు. చిట్యాల మండలకేంద్రంలోని వెంకట్రావుపల్లి(సి)లో బోయిని కనకయ్య, గోల్కొండ సరోజన, రామచంద్రపురం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు క్యాతం రమేశ్ తండ్రి రాయమల్లు, చల్లగరిగకు చెందిన గొడిశాల పైడయ్య, మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్లలో కొమురయ్య, బంగ్లాపల్లిలో వర్షిత, అనుమల మోహన్‌రెడ్డి వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందారు. కాగా, విషయం తెలుసుకున్న గండ్ర బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట జడ్పీటీసీలు గొర్రె సాగర్, జోరుక సదయ్య, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు నవీన్, నాయకులు అల్లం

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

రవీందర్, పాండ్రాల వీరస్వామి, వల్లబోజు నరేశ్, దామెర రాజు, మాస్ రమేశ్, కట్కూరి రాజేందర్ పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌పై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

- సోషల్ మీడియా వేదికగా గోడు వెలిబుచ్చిన డ్రైవర్లు
- ఫిర్యాదు స్వీకరించి నిందితులను గుర్తిస్తామని తెలిపిన పోలీసులు

ములుగు, జూన్ 26 (నమస్తే తెలంగాణ): ములుగు జాతీయ రహదారిపై ఇసుక లారీల డ్రైవర్లపై గుర్తుతెలియని వ్యక్తులు దాడులకు పాల్పడుతున్నారు. తాజాగా మంగళవారం అర్ధరాత్రి వాజేడు నుంచి వెంకటాపురం(నూగూరు)కు వెళ్లే రహదారిలో ఓ లారీ డ్రైవర్‌పై దాడి చేశారు. తల పగలగొట్టి డబ్బులు డిమాండ్ చేసి తీరును బాధిత డ్రైవర్‌తో పాటు తోటి డ్రైవర్లు వీడియో తీసి సోషల్ మీడియా 'ఎక్స్'వేదికగా పోస్టు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. డ్రైవర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపురం(నూగూరు) మండలంలోని ఇసుక క్వారీకి వాజేడు నుంచి వెళ్తుండగా వై జంక్షన్ దాటిన తర్వాత మొదటగా వచ్చే గ్రామం దాటిన అనంతరం వచ్చే ఊరి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు తెల్లకారులో వచ్చి లారీని ఆపారు. పైసలు డిమాండ్ చేయగా తన వద్ద లేవని తెలపగా రాళ్లు, కర్రలతో కొట్టారు. వారి వద్ద కత్తులు ఉన్నాయి. మరి కొన్ని లారీలు వస్తుండడం చూసి అక్కడి నుండి వెళ్లిపోయారు. కాగా, బాధిత డ్రైవర్ తల పగలగొట్టగా రక్తపు మరకలతో వెంకటాపురం(నూగూరు) పీఎస్‌కు వెళ్లి అక్కడి పోలీసులకు విషయాన్ని తెలపగా వారు తమ పరిధి కాదని వాజేడు పీఎస్‌లో ఫిర్యాదు చేయాలని చెప్పి పంపించినట్లు తెలిసింది. సదరు డ్రైవర్ వెంకటాపురం నుంచి వాజేడు వెళ్లలేక ఇసుకను లోడ్ చేసుకునేందుకు ర్యాంపునకు వెళ్లినట్లు తెలిసింది. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా బాధిత డ్రైవర్‌ను పిలిపించి ఫిర్యాదును స్వీకరించి దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మీ సేవ కేంద్రాల్లో ధరల పట్టికలు ఏర్పాటు చేయాలి : అదనపు కలెక్టర్

ములుగురూరల్, జూన్ 26 : మీ సేవ కేంద్రాల్లో ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని మీసేవ కేంద్రాలు, ఆధార్ కార్డుల నమోదు నిర్వాహకులతో సాంకేతిక సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యాప్ అయిన 'టీ వ్యాలెట్, టీ యాప్ ఫోలియో'పై మీసేవ కేంద్రాలకు వచ్చే వారికి అవగాహన కల్పించాలన్నారు. మీ సేవ కేంద్రాలపై ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని, దానిని చెడగొట్టేలా ఎవరూ వ్యవహరించొద్దన్నారు. నిర్వాహకులు నిర్దేశిత రుసుం మాత్రమే వసూలు చేయాలని, అధిక వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ మీ సేవ కేంద్రాల్లో వచ్చే నెల నుంచి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వా రా పేమెంట్ చేసేలా సర్వీసులు అప్‌డేట్ అవుతాయన్నారు. టీఎస్‌టీఎస్ మేనేజర్ విజయ్, రాకేశ్ పాల్గొన్నారు.

సిమెంట్ సెల్ వ్యాధిని అంతమొందించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగురూరల్: సికిల్ సెల్ వ్యాధిని అంతమొందించేలా వైద్య సిబ్బంది పనిచేయాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. బుధవారం డీఎంహెచ్‌వో అల్లెం అప్ప య్య, ప్రొగ్రాం ఆఫీసర్ పోరిక రవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సికిల్ సెల్ వ్యాధిపై జిల్లా కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో 2047నాటికి వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఈ వ్యాధి గిరిజన ప్రాంతాల్లో అధికంగా వస్తున్నదని, ముందస్తు వైద్య పరీక్షలను నిర్వహించి వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధిపై సమాజంలో అందరికి అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని నివారించవచ్చునని తెలిపారు.

అనుకూలంగా మాట్లాడలేదని దాడికి యత్నం

గణపురం, జూన్ 26 : పంచాయితీలో తమ కు అనుకూలంగా మాట్లాడలేదని మంగళవా రం రాత్రి ఐదుగురు వ్యక్తులు నగరంపల్లికి చెందిన జెల్లా రవి ఇంటిపై దాడికి యత్నించారు. వివరాలిలా ఉన్నాయి.. నగరంపల్లిలో మంగళవారం మోరంచ వాగు నుంచి వేసిన పైపులైన్‌కు సంబంధించి ఇరువర్గాల మధ్య పంచాయితీ నిర్వహించారు. దాడికి యత్నించిన వ్యక్తులది తప్పుకాగా రవి అదే విషయాన్ని చెప్పాడు. దీంతో వారు కోపంతో పంచాయితీ జరుగుతున్న క్రమంలో రవిపై దాడికి ప్రయత్నం చేయడంతో అక్కడున్నవారు సర్దిచెప్పి పంపించారు. అదే రాత్రి ప్రెస్ స్టిక్కర్‌తో ఉన్న వాహనంలో ఐదుగురు వ్యక్తులు రవి ఇంటికి వెళ్లి వీరంగం సృష్టించారు. అక్కడే మద్యం తాగి రవి కోసం బాత్రూం, ఇంటి పరిసరాల్లో వెతికారు. భయభ్రాంతులకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. గణపు రం పోలీసులు రవిని రాత్రి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు వచ్చి వెళ్లిన అనంతరం సదరు వ్యక్తులు మళ్లీ వచ్చి నానా వీరంగం సృష్టించి కుటుంబ సభ్యులను దుర్భాషలాడారు. జరిగిన సంఘటనపై బాధితుడు రవి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నారు. దాడికి యత్నించిన వ్యక్తులు వాడుతున్న వాహనానికి ప్రెస్ స్టిక్కర్, పోలీస్ సైరన్ ఉన్నట్లు తెలిసింది. తాము అధికార పార్టీకి చెందిన వారమని, మమ్మల్ని ఏంచే యలేరని బాహాటంగానే అంటున్నారు.

వ్యాధుల నివారణకు చర్యలు

తాడ్వాయి : వార్షాకాలంలో విజృంభించే కీటక జనిత వ్యాధుల నియంత్రణకు వైద్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్ బుధవారం గొత్తికోయగూడేలు, కొండాయి గూడెంను సందర్శించారు. జ్వరాలు ప్రబలకుండా వైద్యసిబ్బంది చేపడుతున్న ఇండోర్ స్ప్రేను పరిశీలించారు.

ఐలాపూర్‌ను సందర్శించిన ఐటీడీఏ పీవో

కన్నాయిగూడెం, జూన్ 26 : మండలంలోని ఐలాపూర్ గ్రామాన్ని బుధవారం ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా సందర్శించారు. గ్రామంలో కనీస సౌకర్యాలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరమ్మతులపై గ్రామస్తులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులతో కలిసి అంగన్‌వాడీ కేంద్రం, ఆశ్రమ పాఠశాలను పీవో పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో స్టాక్ వివరాలు, చిన్నారులకు పౌష్టికాహారంపై టీచర్లను వివరాలు అడిగారు. వర్షాకాలంలో స్టాక్ తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనని వారు పీవో దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన పీవో మూడు నెలలకు కావాల్సిన స్టాక్ జీసీసీ వాహనం ద్వారా అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని మేనేజర్‌ను ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఆర్‌వో ప్లాంట్ రిపేర్, మరుగుదొడ్లు, కిచెన్‌షెడ్, బిల్డింగ్ మరమ్మతులను వెంటనే పూర్తిచేయాలన్నారు. అనంతరం ఈఈ, డిప్యూటీ ఈఈ, ఏటీడీవో, ఏఈలు గురువారం గ్రామాన్ని సందర్శించి కనీస సౌఖర్యాలు, వర్షాకాలంలో రోడ్డుమార్గం ఉండే విధంగా నివేదిక తాయారు చేసి వెంటనే అందించాలని పీవో ఆదేశించారు.

కాంగ్రెస్సే దేశానికి పెద్ద శత్రువు

కృష్ణకాలనీ, జూన్ 26 : బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేసి దేశద్రోహానికి పాల్పడుతుందని ప్రచారం చేసిన కాంగ్రెస్సే దేశానికి పెద్ద శత్రువని బీజేపీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ మార్తినేని ధర్మారావు అన్నారు. 1975 జూన్ 25ను ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా భావించి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిషిధర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమెర్జెన్సీ విధించి నాడు కాంగ్రెస్ ప్రజా స్వా మ్యాన్ని ఖూనీ చేసిందన్నా రు. అప్పు డు రాజ్యాంగ విరుద్ధమైన మార్గాలతో అధికారం చేపట్టిన కాం గ్రెస్ ఇప్పుడు కూడా అలాంటి కుట్రలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. పార్టీ రాష్ట్ర నాయకుడు వెన్నంపెల్లి పాపయ్య, చదువు రాచెందర్‌రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

తాడ్వాయి, జూన్ 26 : మండలంలోని బయ్యక్కపేట గ్రామ సమీపంలోని సారలమ్మ గొత్తికోయ గుడెంలో జరుగుతున్న బాల్య వివాహాన్ని మంగళవారం అధికారులు అడ్డుకున్నారు. విస్వసనీయ సమాచారం మేరకు డీసీపీయూ సిబ్బంది సంజీవ, సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, సపర్‌వైజర్ విక్రమ్, కౌన్సిలర్ రజిని, ఆర్ఐ, పోలీస్ సిబ్బందితో కలిసి వివాహాన్ని అడ్డుకున్నారు. అబ్బాయి, అమ్మాయి వివరాలు గ్రామ పెద్ద దేవయ్య ద్వారా తెలుసుకుని బాల్య వివాహం చేయడం నేరమని, వివాహాన్ని నిలిపివేయాలని సూచించారు. అనంతరం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. బాలికను వారివెంట తీసుకెళ్లి

బాలికతో మాట్లాడుతున్న అధికారులు

సీడబ్ల్యూసీ ఎందుట హాజరుపరిచారు. ఆమె ఆదేశాల మేరకు బాలికను బాల సదనంలో చేర్పించారు.

కాటారం పీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర బృందం

కాటారం, జూన్ 26 : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్